జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :92 పేజీలు 8 వెల : 5 గురువారం 18 డిసెంబర్ 2025



విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489





## మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది

ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం

2లో..




2లో..

### ప్రాయోజిత పథకాల్లో వెనకబాటు సరికాదు

### నిధులను సకాలంలో వినియోగించాలి

### అధికారులు, మంత్రులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం


# కేంద్ర పథకాలపై దృష్టి పెట్టండి

తద్వారా పీఎంఏవై -అర్బన్ ఇళ్లకు మరింతగా ఖర్చు పెట్టే అవకాశం ఉంటుందన్నారు. 'వివిధ సీఎస్ఎస్ పథకాల ద్వారా రూ. 24,513 కోట్ల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉండగా.. ఇంకా రూ. 6,252 కోట్ల నిధులు ఖర్చు పెట్టలేదు. ప్రభుత్వ శాఖలు కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకోవటంలో ఎందుకు వెనుకపడుతున్నాయని ప్రశ్నించారు.

### గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్‌పై సీరియస్

### వారికి 74 శాతం మాత్రమే అటెండెన్స్ ఉండడం దారుణం

### దీనిపై కలెక్టర్లు దృష్టి పెట్టాలన్న సిఎం చంద్రబాబు



## గ్రామస్థాయి సామర్థ్యాల పెంపునకు కృషి: పవన్ సూచన

అమరావతి: రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్లు అందరికీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. 5 వ జిల్లా కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 4 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేశామన్నారు. 1.20 లక్షల ఫాం పాండ్స్ తవ్వి లక్ష్యాలను చేరుకున్నామన్నారు. రూ. 4,330 కోట్ల మేర నిధులను వేతనాలుగా నరేగా నుంచి చెల్లించామని.. గ్రామ పంచాయితీల్లో రెవెన్యూ ఆర్జనపై కూడా దృష్టి సారించామని చెప్పారు.గ్రామీణ స్థాయిలో పాలనా సామర్థ్యాల పెంపు కోసం కృషి చేయాలని సూచించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధిపైనా కలెక్టర్లు దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్ర పథకాల అమలులో వంద శాతం ఫలితాలు సాధించిన అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు.



2లో..

## మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌కు ధారాదత్తం

జగన్ హయాంలో 17 మెడికల్ కాలేజీలు ప్రారంభం

పేదలకు వైద్యం అందుబాటులోకి తేవాలన్న లక్ష్యం

వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి




2లో..

## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిల్

పిల్ దాఖలు చేసిన జయ వింధ్యాల



ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు.

# స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

### ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు

### తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే

### అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు

హైదరాబాద్: ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ మిగతా 2లో

### స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

### హైకోర్టులో సవాల్ చేస్తాం: బిఆర్ఎస్




2లో..

ఉదయం న్యూస్

# కేంద్ర పథకాలపై దృష్టి పెట్టండి



అమరావతి:కేంద్ర ప్రాయోజిత పథకాలు, నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం నాడు సమీక్ష జరిపారు. కొన్ని శాఖలు, జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం సరికాదని సీఎం చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో అన్నారు. ఖర్చు పెట్టకుండా మిగిలిపోయిన కేంద్ర నిధులను జనవరి 15వ తేదీ నాటికి ఖర్చు పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. సమగ్ర శిక్షా పథకం కింద రూ.1363 కోట్లకు రూ.1259 కోట్లు ఖర్చు పెట్టామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న నిధులను కూడా త్వరితగతిన ఖర్చు పెడతామని మంత్రి లోకేష్ చెప్పారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రూ.1200 కోట్లు అడిగామని సీఎంకు లోకేష్ వివరించారు . పీఎంఏవై–అర్బన్ నిధులు ఖర్చు పెట్టే అంశాన్ని పర్యవేక్షించాలని మంత్రి కొలుసు పార్థసారధిని సీఎం ఆదేశించారు. గతంలో విజిలెన్స్ విచారణ కారణంగా పనులు నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలకు వెసులుబాటు కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. తద్వారా పీఎంఏవై -అర్బన్ ఇళ్లకు మరింతగా ఖర్చు పెట్టే అవకాశం ఉంటుందన్నారు. 'వివిధ సీఎస్ఎస్ పథకాల ద్వారా రూ. 24,513 కోట్ల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉండగా.. ఇంకా రూ. 6,252 కోట్ల నిధులు ఖర్చు పెట్టలేదు. ప్రభుత్వ శాఖలు కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకోవటంలో ఎందుకు వెనుకపడుతున్నాయని ప్రశ్నించారు. ఏడాది చివరిలో కేంద్రంలోని వివిధ శాఖల వద్ద నిధులు ఉండిపోతున్నాయి. వాటిని సమర్ధంగా వినియోగించుకోవాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్‌లో కేవలం 38 శాతం మాత్రమే ఖర్చు చేయడం ఏంటి? జనవరి నాటికి పీఎంఏవై అర్బన్‌లో 75 శాతం నిధులు ఖర్చు చేస్తే అదనంగా కేంద్రం నుంచి నిధులు రాబట్టుకోవచ్చన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ నిధులను త్వరితగతిన ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలి. జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు, రాష్ట్ర కృషి వికాస్ యోజన కింద కూడా త్వరితగతిన నిధులు వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన మిగతా నిధులను కూడా కేంద్రం నుంచి సాధించే అవకాశం ఉంటుంది. నిధుల లేక ఓ వైపు ఇబ్బందులు పడుతుంటే కేంద్ర పథకాల్లో ఉన్న నిధులను ఖర్చు చేయకపోవడమేంటీ..? ఎట్టి పరిస్థితుల్లో కేంద్రం కేటాయించిన రూ.24,513 కోట్లు ఖర్చు చేయాల్సిందే. కేంద్ర నిధులు ఖర్చు చేస్తే మరో రూ.5 నుంచి 6 వేల కోట్లు అదనంగా తెచ్చుకుందాం. ఈ ఏడాది కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రూ. 30 వేల కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకోండి. కేంద్రంలోని సంబంధిత మంత్రులతో టచ్ లోకి వెళ్లండి. బడ్జెట్ ప్రిపరేషన్ సమయంలోనే కలిస్తే ఏపీకి అదనంగా నిధులు సాధించుకునే అవకాశం ఉంటుంది. ఈ నెలలోనే బడ్జెట్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలూ తయారీ మొదలు పెడతాయన్నారు.

63 వేల ప్రభుత్వ ఖాతాలు ఇన్ యాక్టివ్‌గా ఉన్నాయి. ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాల్లో రూ.155 కోట్ల మేర నిధులు బ్యాంకుల్లో ఉండిపోయాయి. ఆ నిధులను విత్ డ్రా చేయించండి. బ్యాంకుల్లో ఉండిపోయిన నిధులకు సింపుల్ వడ్డీ అయినా వచ్చేలా చూడండి. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఆడిట్స్ త్వరలోనే పూర్తి కావాలి.' అని మంత్రులకు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

# వరుసగా మూడోరోజూ నష్టాలు

## నష్టాలతో ముగిసిన సూచీలు

ముంబై: దేశీయ సూచీలు వరుసగా మూడోరోజు కూడా నష్టాలనే చవిచూశాయి. బుధవారం ఉదయం లాభాల్లోకి వచ్చిన సూచీలు చివరకు నష్టాలతోనే రోజును ముగించాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ పడిపోతుండడం, విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు కూడా మార్కెట్లను వెనక్కి లాగాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (85, 679)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కిందకు దిగ జారింది. ఒక దశలో 84, 889 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే ఆ తర్వాత అమ్మకాలు వెల్లువెత్తడంతో సెన్సెక్స్ కిందకు దిగివచ్చింది. చివరకు సెన్సెక్స్ 120 పాయింట్ల నష్టంతో 84, 559 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 41 పాయింట్ల నష్టంతో 25, 818 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఏపీఎల్ అపోలో, హిందుస్థాన్ జింక్, శ్రీరామ్ ఫైనాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. మ్యాక్స్ హెల్త్‌కేర్, పాలీక్యాబ్, కోల్గేట్, పీబీ ఫిన్‌టెక్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 90.38గా ఉంది.

# స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

# అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

హైదరాబాద్:ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ సాక్షిగా ఇవాళ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ పార్టీ నిలువునా ఖూనీ చేసిందని విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానాల పైనే కాదు.. చివరికి రాజ్యాంగంపై కూడా రాహుల్ గాంధీకి ఏమాత్రం గౌరవం లేదని మరోసారి తేలిపోయిందని అన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి మరీ సీఎం రేవంత్ పార్టీ ఫిరాయింపులకు తెరతీసిన నాటి నుంచి నేటి స్పీకర్ నిర్ణయం వరకూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అడుగడుగునా అపహాస్యం చేస్తూనే ఉందని కేటీఆర్ విమర్శించారు. అభివృద్ధి కోసం పార్టీ మారినట్టు సాక్షాత్తు ఫిరాయింపు ఎమ్మెల్యేలే అనేక సార్లు ప్రకటించినా వారిని కాపాడటం రాహుల్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని అన్నారు. కేవలం ఫోటోలకు ఫోజులిచ్చేందుకు చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని.. తండ్రి చేసిన చట్టాన్నే గౌరవించలేని అసమర్థ నాయకుడిగా రాహుల్ గాంధీ చరిత్రలో మిగిలిపోతారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెండేళ్ల పాలనా వైఫల్యాలపై పంచాయతీ ఎన్నికల్లో పల్లెపల్లెనా వెల్లువెత్తుతున్న ప్రజావ్యతిరేకతకు భయపడే కాంగ్రెస్ పార్టీ బై ఎలక్షన్స్ అంటే జంకుతోందని కేటీఆర్ అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్య తీసుకోకుండా వెనకడుగు వేయడానికి ప్రధాన కారణం ఇదేనని తెలంగాణ సమాజానికి స్పష్టంగా అర్థమైపోయిందని విమర్శించారు. గోడ దూకిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడినట్టు కాంగ్రెస్ అనుకున్నా.. ప్రజాక్షేత్రంలో వారిని ఎమ్మెల్యే పదవికి అనర్హులుగా ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎప్పుడో ప్రకటించేశారని తెలిపారు. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కారని ఆరోపించారు. సేవ్ ది కానిస్టిట్యూషన్ అంటూ రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉపన్యాసాలు ఇస్తారని.. కానీ ఆచరణలో మాత్రం ఆ నినాదం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. ఆచరణలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా దెబ్బతీసిన ఈ ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశిరచిన యాంటీ–డిఫెక్షన్ నియమాలను పూర్తిగా పక్కన పెట్టి.. అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం. ఇది రాజ్యాంగాన్ని కాలరాయడమే. ఇది ఎంతో సిగ్గుచేటు. ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చ అని అన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మాజీ ఎంపి వినోద్ కుమార్ అన్నారు. స్వయంగా ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పారు. కానీ ఇవాళ స్పీకర్ మాత్రం పార్టీ మారలేదు అని చెప్పడం ఎంత వరకు కరెక్ట్. 10వ షెడ్యూల్‌లో రాజ్యాంగ సవరణ చేయాలి. పార్లమెంట్‌లో వెంటనే పార్టీ ఫిరాయింపులపై ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

# జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్




హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 17తో ముగిసే అభ్యంతరాల సమర్పణ గడువును మరో రెండు రోజులు అంటే డిసెంబర్ 19 వరకు పొడిగిస్తూ ఆదేశించింది. పిటిషనర్ల న్యాయవాదులు మూడు రోజులు పొడిగించాలని కోరగా, డెడ్‌లైన్ దగ్గరపడటంతో రెండు రోజులు సరిపోతాయని హైకోర్టు పేర్కొంది. అదనంగా, వార్డుల వారీగా జనాభా సంఖ్యతో పాటు మ్యాప్‌లను 24 గంటల్లోపు పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని జీహెచ్ఎంసీకి ఆదేశించింది. ఇది ప్రజలు అభ్యంతరాలు సమర్పించడానికి సహాయపడుతుందని కోర్టు అభిప్రాయపడింది. సెన్సస్ కమిషనర్ ఇచ్చిన డిసెంబర్ 31 డెడ్‌లైన్ గురించి అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించి 150 నుంచి 300 వార్డులకు పెంచుతూ డిసెంబర్ 9న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయింది. దీనిపై వెల్లువలా అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, సరిహద్దులు అశాస్త్రీయంగా ఉండటం వంటి ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆదేశాలతో డీలిమిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగే అవకాశం ఉంది. ప్రజలు తమ అభ్యంతరాలు సమర్పించుకోవడానికి అదనపు సమయం లభించింది. ముఖ్యంగా అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ స్థానాలు, మున్సిపల్ వార్డులు వంటి ఎన్నికల యూనిట్ల సరిహద్దులను జనాభా మార్పుల ఆధారంగా సర్దుబాటు చేయడం చేస్తారు. జనాభా పెరిగితే లేదా తగ్గితే, ప్రతి ఎన్నికల ప్రాంతంలో ఓటర్ల సంఖ్య సమానంగా ఉండేలా చూడటం,ఒక వార్డులో జనాభా చాలా పెరిగితే, దాన్ని రెండు వార్డులుగా విభజించి సరిహద్దులు మార్చడం చేస్తారు.



# ముగిసిన పంచాయితీ సమరం

హైదరాబాద్: తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564, భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలు పొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు పంచాయితీల్లో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7నుంచి 1 గంటవరకు పోలింగ్ జరగగా, 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలు పెట్టారు. పలు గ్రామాల్లో ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది. మూడు దశలతో పంచాయితీ సమరం ముగిసింది. గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 22న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేస్తారు. దీంతో గ్రామాల్లో పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. గడువు ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. మధ్యాహ్నం 1 గంటల వరకు 80.78శాతం పోలింగ్ నమోదయ్యింది. సర్పంచ్ ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించిన వెంటనే, తదుపరి ప్రక్రియగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్ ఫలితం తేలిన తర్వాత, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేసారు. మెజారిటీ గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.

# మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

న్యూఢిల్లీ: ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరఫున స్నేహపూర్వక సోదరభావ శుభాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు.

ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం. ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

# ఆధార్ డేటా సురక్షితం

## పార్లమెంటులో కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ: భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ డేటా బేస్ నుంచి ఆధార్‌కార్డు హోల్డర్ల డేటా దుర్వినియోగం జరగలేదని కేంద్రం స్పష్టంచేసింది. ఆధార్ డేటా బదిలీ, స్టోరేజీ సమయంలో అధునాతన ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ పర్యవేక్షణలో ఆధార్ వ్యవస్థ సురక్షితంగా ఉందని తెలిపారు. అధునాతన భద్రతా చర్యల కారణంగా పౌరుల ఆధార్ డేటా సురక్షితంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు వెల్లడించింది.

ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఉడాయ్‌లో సుమారు 134 కోట్ల మంది ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 16వేల కోట్ల అథంటికేషన్ లావాదేవీలు జరిగాయని కేంద్రమంత్రి తన సమాధానంలో వెల్లడించారు. బలమైన సాంకేతిక, సంస్థాగత భద్రతా చర్యల కారణంగా ఆధార్ డేటా సురక్షితంగా ఉందని తెలిపారు. ఆధార్ డేటా భద్రతకు ఉడాయ్.. డిఫెన్స్- ఇన్- డెప్త్ విధానాన్ని అనుసరిస్తూ బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. ఇందులో ఒక లేయర్ దెబ్బతిన్నా.. మిగిలినవి డేటాకు రక్షణ కల్పిస్తాయని చెప్పారు. ఇది ఎప్పటికప్పుడు ఆధార్ సైబర్ సెక్యూరిటీకి సంబంధించి సూచనలు చేస్తుంటుందని పేర్కొన్నారు. దీనికితోడు స్వతంత్ర ఆడిట్ ఏజెన్సీలు కూడా ఆధార్ ఎకోసిస్టమ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.

# స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

## హైకోర్టులో సవాల్ చేస్తాం: బిఆర్ఎస్


హైదరాబాద్: ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆయన నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. ఇది స్పీకర్ నిర్ణయం కాదని, జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నిర్ణయమని విమర్శించారు. స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఇబ్బంది పెడుతున్నారని సంజయ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నుంచి ఎప్పుడో జడ్జిమెంట్ వచ్చిందని, ఆర్డర్ కాపీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి వచ్చిందని సంజయ్ విమర్శించారు. ట్రెజరీ బెంచ్‌కి టాయిలెట్ దగ్గరగా ఉంటుందని కాంగ్రెస్ వాళ్ళ పక్కన కూర్చున్నామని తమ ఎమ్మెల్యేలు చెబుతున్నారని సంజయ్ అన్నారు. 'మా వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పునిచ్చారు. స్పీకర్ తీరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తామ'ని సంజయ్ తెలిపారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా ఉన్న స్పీకర్ తీర్పును వ్యతిరేకిస్తున్నామని, స్పీకర్ రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. స్పీకర్ పూర్తిగా విఫలమయ్యారని, స్పీకర్ తీర్పుపై జనాలు నవ్వుకుంటున్నారని, వ్యవస్థలపై ఉన్న నమ్మకం పోయిందని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఉప ఎన్నికలు వస్తాయా అని సీఎం అన్నారని, తాజాగా స్పీకర్ జడ్జిమెంట్ కూడా సీఎం మాటలలాగానే ఉందని విమర్శించారు.?

# మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌కు ధారాదత్తం

అమరావతి:మాజీ సీఎం వైఎస్ జగన్ విజన్‌తో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి ఉండాలన్నది సంకల్పించారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు వస్తే ఆరోగ్యశ్రీ ఖర్చులు తగ్గుతాయని జగన్ భావించారన్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నారని మండిపడ్డారు. విద్య, వైద్యం పూర్తిగా ప్రైవేట్ పరం అయితే ప్రభుత్వం ఉండి ఏం లాభం అని.. ఇది పీపీపీ కాదు, పెద్ద స్కామ్ అన్ని ÷ర్ అయ్యారు. ఏదైనా ప్రైవేటుకు వెళ్తే ప్రజలకి నష్టమే అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.'వైఎస్ జగన్ చాలా కృషి చేసి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వం అన్యాయంగా ప్రైవేట్ పరం చేస్తానంటుంది. ప్రైవేటుపరం అయిపోతే పేదల పరిస్థితి ఏంటి?. విద్య, వైద్యం పూర్తిగా ప్రవేటు అయిపోతే ప్రభుత్వం ఉండి ఏం లాభం?. ప్రైవేట్ అత్యుత్తమం అని చంద్రబాబు చెప్పడం దారుణం. ప్రైవేట్ వాళ్ళు ఎందుకు సర్వీస్ చేస్తారు?. సొంతగా సర్వీస్ చేస్తే పర్లేదు ప్రభుత్వ ఆస్తులు కట్టబెట్టాక ఏంటి?. ఇది పీపీపీ కాదు పెద్ద స్కాం. ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. విభజన తర్వాత ఇంత స్పందన రావడం ఇదే మొదటిసారి. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సంతకాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగ 1.4 కోట్ల సంతకాలు వచ్చాయి. ప్రజల స్పందనకి చంద్రబాబు కొంచం తగ్గారు. ప్రభుత్వ అనే పేరు ఉంటుంది అంటున్నాడు. పేరు ఒక్కటే ఉంటే ఏమి ఉపయోగం.. అన్ని ఇచ్చి ప్రైవేటుకి ఇవ్వడం ఏంటి?. రాష్ట్రంలో చాలా మెడికల్ కాలేజీలు హాస్పిటల్స్ ప్రభుత్వం నడపడం లేదా?. రెండేళ్లు జీతాలు ఇస్తాం అంటున్నారు.. వాటికి అయ్యే ఖర్చుతో కాలేజీలు పూర్తి చెయ్యండి. ఏ విద్యార్థి అయినా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదవాలని కోరుకుంటారు. అవసరం లేకపోయినా చంద్రబాబు ప్రైవేటీకరణను నెత్తిన పెట్టుకున్నాడు' అని సజ్జల మండిపడ్డారు. 'సీఎం చంద్రబాబు సిద్దాంతమే ప్రవేటీకరణ. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే. చంద్రబాబు ఇక్కడితో ఆగడు పీహెచ్సీలు కూడా ప్రయివేటుకు ఇస్తాను అంటాడు. చంద్రబాబు రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నాడు. కోటి నాలుగు లక్షల 11 వేల సంతకాలు వచ్చాయి. బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేసినట్టే ప్రజలు తీర్పు ఇచ్చారు. ప్రజల నిర్ణయాన్ని చంద్రబాబు గౌరవించాలి.. కావాలి అంటే క్రెడిట్ నువ్వే తీసుకో. చంద్రబాబుకి క్రెడిట్ చోరీ చెయ్యడం అలవాటే కదా. చంద్రబాబు ఈ వయసులో ప్రజల ఉసురు పోసుకోవద్దు.. నిర్ణయం మార్చుకో. మిగిలిన రంగాల్లో

ప్రైవేటీకరణ వేరు.. మెడికల్ కాలేజీలు వేరు. ఏదైనా ప్రైవేటుకు వెళ్తే ప్రజలకి నష్టమే. రోడ్లు పీపీపీలో జరుగుతున్నాయి, అందుకే టోల్ టాక్స్ భారీగా వసూల్ చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి వస్తుంటే చార్జీల కంటే టోల్ టాక్స్ ఎక్కువ అవుతుంది. ప్రజలు సంతకాలు చేశారో లేదో ప్రజల్లోకి వెళ్లి తెలుసుకోండి. ప్రజల్లోకి వెళ్లే ధైర్యం మంత్రులకి ఉందా?' అని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిల్




అమరావతి:మావోయిస్టు అగ్ర నేత హిడ్మా ఎన్‌కౌంటర్ సంచలనంగా మారింది. హిడ్మాతోపాటు ఇతరుల ఎన్‌కౌంటర్ పై పీపుల్స్ యూనిటి ఫర్ సివిల్ లిబర్టీస్ హ్యూమన్ రైట్స్ ఫోరం అధ్యక్షురాలు జయ వింధ్యాల హై కోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సిట్టింగ్ జడ్జితో లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జయ వింధ్యాల దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ఉంచారు. మెజిస్టీరియల్ విచారణపై పిటిషనర్ల కు అభ్యంతరం ఉంటే సెషన్స్ జడ్జ్ లేదా మెజిస్ట్రేట్‌ని ఆశ్రయించాలని పేర్కొన్నారు. నేరుగా హై కోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేయడం కంటే, కింది కోర్టులో ఫిర్యాదు చేసి విచారణ కోరడం సరైన పక్రియ అని అయన అభిప్రాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత చట్టబద్దంగా జరగాల్సిన మెజిస్టీరియల్ విచారణ ఇప్పటికే మొదలైందని,

దర్యాప్తు సంస్థలు నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నాయని ఏజీ కోర్టుకు తెలిపారు. ఇదిలా ఉంటే.. అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలను పరిగణలోకి తీసుకున్న హై కోర్టు ధర్మాసనం, ఈ విషయంలో మరింత లోతుగా అధ్యాయనం చేయాలని పిటీషనర్ తరుపు న్యాయవాదిని ఆదేశించడం గమనార్హం.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# మూడో సారి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యాదర్శిగా ఎంఎండి ఫిరోజ్ బాధ్యతలు

**నంద్యాల ప్రతినిధిఉదయం న్యూస్**



తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో, తెలుగుదేశం పార్టీ అధిష్టానం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా %చీవీణ% ఫిరోజ్ గారికి మరోసారి బాధ్యతలు అప్పగించనుంది.లిఎన్ ఎండి ఫిరోజ్ సమర్థ నాయకత్వంలో నంద్యాల జిల్లాలోని మొత్తం 7 అసెంబ్లీ నియోజకవర్గాలు మరియు నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం భారీ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించారు .తెలుగుదేశం పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజలతో నిత్య సంబంధం వంటి అంశాల్లో ఆయన చూపిన చొరవకు ఇది స్పష్టమైన నిదర్శనమని ప్రజలు హర్షిస్తున్నారు.తెలుగుదేశం పార్టీపై అంకితభావంతో, ప్రజాసేవలో నిబద్ధతతో నిరంతరం పనిచేస్తున్న ఎన్ ఎండి ఫిరోజ్ సేవలకు ఇది మరో గొప్ప గుర్తింపుగా నిలవనుంది

# కొత్తూరులో వసతి గృహ నిర్మాణమునకు 3 లక్షలు విరాళం..!

-ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న వసతి గృహ నిర్మాణమునకు మూడు లక్షలు భక్తులు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఈవో యం. రామకృష్ణ బుధవారం తెలిపారు. పాణ్యం మండలం గోనవరం గ్రామానికి చెందిన కీ"శే" బండారు వెంకటసుబ్బయ్య ధర్మపత్ని బండారు వెంగళమ్మ ల జ్ఞాపకార్థం వారి ముని మనవడు బండారు నాగ మనోజ్ అనే భక్తుడు మూడు లక్షల రూపాయలు నగదు విరాళంగా ఇచ్చారని, వారికి ఆలయ మర్యాదలతో శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి పూలమాలలు, శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, గోనవరం మాజీ సర్పంచ్ భాస్కర్ సిబ్బంది దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ముస్లిం యూత్ ఆధ్వర్యంలో అల్లూరికి అండగా నిలిచిన ఫజలుల్లా ఖాన్, షేక్ మదీనా పుస్తకావిష్కరణ

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, డిసెంబర్ 17 :**



పిడుగురాళ్ల ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్లూరికి అండగా నిలిచిన ఫజలుల్లా ఖాన్ ం షేక్ మదీనా పుస్తకావిష్కరణ కార్యక్రమం బుదవారం పట్టణంలోని సూఫీ మస్జిద్ నందు జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ , తెలుగు ప్రజల విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు. ఆధునిక ఆయుధాలు, సుశిక్షితులైన సైన్యం కలిగిన బ్రిటిష్ ప్రభుత్వంతో గిరిజన ప్రజలను కూడదీసి పోరాడిన అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్ర్యం కోసం 27 ఏళ్ల వయసులో బ్రిటిష్ తూటాలకు బలైన యోధుడు గురించి ఆయనతో పాటు అమరులైన గిరిజన నేతల చరిత్ర ప్రజల మదిలో వుంది. ఆ మన్యం వీరుడికి ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనా కొండంత అండగా నిలిచారనీ, కొద్దిమంది పండితులకు, పరిశోధకులకు మాత్రమే తెలిసిన ఈ ముస్లిం యోధుల గురించి సయ్యద్ నశీర్ అహమ్మద్ రచించిన 'అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లాఖాన్ – షేక్ మదీనా' పుస్తకంలో అనేక వివరాలు వున్నాయని మత సామరస్యానికి ప్రతీక గా నిలిచిన ఇటువంటి చరిత్రలు నేటి యువత తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ముజీబ్, జమాత్ ఏ ఉలేమా అధ్యక్షుడు హాఫిజ్ తాజుద్దీన్, సూఫీ మస్జిద్ ముతవల్లి షేక్ రజాక్, జమాత్ ఏ ఉలేమా సభ్యులు ముఫ్తీ అబ్దుల్ ఖదీర్, ముఫ్తీ మునీర్ , మౌలానా షరీఫ్, హాఫిజ్ అబ్దుల్ మజీద్, అబ్దుల్ రహీం, ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మున్నా, ఇర్షాద్, ఖాసిం సైదా,రఫీ, అమీర్ ఖాన్,అక్బర్ , కరిముల్లా, రఫూఫ్, మాబు, తదితరులు పాల్గొన్నారు.

# గంగిరెడ్డిపాలెం వద్ద వ్యవసాయ కూలీల ఆటో ప్రమాదం పలువురికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

**మాచవరం, ఉదయం న్యూస్, డిసెంబర్ 17 :**



మాచవరం మండలం గంగిరెడ్డి పాలెం డోల్లవాగు వద్ద బుధవారం వ్యవసాయ కూలీలతో వెళుతున్న ఆటో ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా మరో ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. పిడుగురాళ్ల అయ్యప్ప నగర్ నుండి మాచవరం మండలం వెల్లంపల్లి వేమవరం గ్రామాల్లో కూలి పనులు చేసుకునేందుకు వ్యవసాయ కూలీలు ఆటో లో బయలుదేరారు. కూలీల ఆటో గంగిరెడ్డిపాలెం వద్దకు రాగానే అదుపుతప్పి ఆటో పల్టీ కొట్టంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను108 ద్వారా పిడుగురాళ్ల వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# అధ్వాన స్థితిలో ......హెుళగుంద-ధణాపురం రోడ్డు..!

**రోడ్డు పనులు ప్రారంభించాలని ఎన్ని వినంతు చేసిన ఫలితం శూన్యం.**

**రోడ్డు వైపు కన్నెత్తి చూడని అధికారులు.**

**హెుళగుంద, ఉదయం న్యూస్:**



ప్రభుత్వాలు మారినా ధణాపురం – హెూళగుంద రహదారి రూపురేఖలు మాత్రం మారడం లేదు.ముఖ్యంగా అధికారులు రహదారి సమస్య పై పట్టించుకోకపోవడంతో రోడ్డు దుస్థితి అధ్వానంగా మారింది.మరియు నిత్యం రద్దీగా ఆటోలు,ద్విచక్ర వాహనాలు తిరిగే రహదారి గుంతలమాయమై నరకాన్ని తలపిస్తుంది.వివరాలోకెళ్తే హెుళగుంద నుంచి హెబ్బటం,నాగనాథన హళ్ళి,ధణాపురం వెళ్లే రహదారి తీవ్ర అధ్వాన్నంగా తయారైంది.ఈ రోడ్డు నిర్మాణం పనులు చాలా కాలం నుంచి ప్రారంభించకపోవడంతో రహదారి గుంతలమాయంగా మారి ప్రయాణం నరకయాతనగా మారిందని ప్రయాణికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా రోడ్డు సమస్య పై పలుమార్లు అధికారులకు విన్నవించినా...మరియు పలుమార్లు గ్రామ స్థాయి సమావేశాలు బైకాట్ చేసిన.....ఫలితం లేకపోయింది.దింతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.అలాగే ఈ రహదారిలో ప్రయాణికులు ప్రమాదాలకు గురైన సందర్భలతో పాటు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు సైతం ఎన్నో ఉన్నాయని ప్రయాణికులు,వాహన దారులు తెలిపారు.అంతేకాకుండా ఎల్లార్తి నైట్ హాల్ట్ బస్సు ఒక రోజు వస్తె ఒకరోజు గ్రామానికి రావడం లేదని దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సుమారు 25 కి.మీ పైగానే అద్వాన్నంగా ఉన్న రోడ్డు నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వాజ్‌పేయ్‌ను రాష్ట్రపతి చేయాలనుకున్న బిజెపి

**వాజ్‌పేయ్ తిరస్కరణతో వెనక్కి తగ్గిన పార్టీ**

**అశోక్ టండన్ పుస్తకం 'అటల్ సంస్మరణ్'లో ప్రస్తావన**



న్యూఢిల్లీ: రాష్ట్రపతిగా వాజ్‌పేయి, ప్రధానిగా అద్వానీని చేయాలనుకున్నారా..బిజెపి చేసిన ఈ ప్రయత్నం విఫలం అయ్యిందా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వాజ్‌పేయి మీడియా సలహాదారుగా ఉన్న అశోక్ టండన్ రాసిన పుస్తకం 'అటల్ సంస్మరణ్'లో ఇప్పుడీ విషయాలు చర్చకు వస్తున్నాయి. అయితే వాజ్‌పేయ్ తిరస్కరణతో ఈ వ్యవహారం బయటరకు ర ఆకుండా పోయిందని తెలుస్తోంది. భారత రాష్ట్రపతి అభ్యర్థిగా ఏపీజే అబ్దుల్ కలామ్ పేరును ఎన్నుకోవడానికి ముందు ఆ పదవికి భాజపా అటల్ బిహారీ వాజ్‌పేయి పేరును ప్రతిపాదించిందట. ఆ సమయంలో వాజ్‌పేయి మీడియా సలహాదారుగా ఉన్న అశోక్ టండన్ రాసిన పుస్తకం 'అటల్ సంస్మరణ్' లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. వాజ్‌పేయి పేరును రాష్ట్రపతి పదవికి ప్రతిపాదించి, ప్రధాని స్థానంలో ఆ పార్టీ అగ్రనేత ఎల్.కె.అద్వాణీని ఎన్నుకోవాలని భాజపా సూచనలు చేసినట్లు అశోక్ టండన్ పేర్కొన్నారు. అయితే పార్టీ చేసిన ఈ ప్రతిపాదనను అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నిరాకరించినట్లు తెలిపారు. ప్రధానిగా ఉన్న తాను రాష్ట్రపతి పదవికి మారడం సరైన చర్య కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. తాను ఎంతటి ప్రజాదరణ పొందిన నాయకుడిని అయినప్పటికీ.. మెజారిటీ ఆధారంగా రాష్ట్రపతి పదవిని పొందలేనని వాజ్‌పేయి పేర్కొన్నట్లు అశోక్ టండన్ తెలిపారు. రాష్ట్రపతి అభ్యర్థి విషయంలో ఏకాభిప్రాయం కుదిరేలా చర్చలు జరపడానికి ప్రధాన ప్రతిక్షమైన కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీ, మన్మోహన్ సింగ్‌లను ఆయన ఆహ్వానించారన్నారు. అనంతరం రాష్ట్రపతి స్థానానికి ఎన్డీఏ తరఫున ఏపీజే అబ్దుల్ కలామ్‌ను అభ్యర్థిగా ప్రతిపాదిస్తున్నట్లు ప్రకటించారన్నారు. దీనికి కాంగ్రెస్ కూడా మద్దతు తెలపడంతో 2002లో అప్పటి ఎన్డీఏ ప్రభుత్వం, ప్రతిపక్షాల మద్దతుతో అబ్దుల్ కలామ్ భారత రాష్ట్రపతిగా ఎన్నికైనట్లు తెలిపారు.వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలోని అనేక ఘటనలను అశోక్ టండన్ తన పుస్తకంలో వివరించారు. అటల్–అద్వానీలకు విధానపరమైన అంశాలపై విభేదాలు ఉన్నప్పటికీ.. భారత రాజకీయాల్లో వారి భాగస్వామ్యం, సహకారం సమతుల్యతకు చిహ్నంగా ఉండేదన్నారు. వారి దిశానిర్దేశరలో భాజపా మరింత అభివృద్ధి చెందినట్లు రాసుకొచ్చారు. మొత్తంగా అద్వానీకి అదృష్టం కలసి రాలేదు. వాజ్‌పేయ్ తరవాత పదేళ్లు యూపిఎ పాలన సాగింది. ఆ సమయంలోరెండుసార్లు ఎన్నికల్లో బిజెపి ప్రతిపక్షానికే పరిమతం అయ్యింది. ఆ తరవాత మోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రతిపాదించడంతో ఇక అద్వానీకి అవకాశం లేకుండా పోయింది.

# ఆందోళనకరంగా రూపాయి పతనం !

రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుముతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారాణాలకు తోడు అంతర్జీతాయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది. ఇప్పుడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యధేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడింగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గుదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు. సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశా యి. మరోపక్క రూపాయి పతనాన్ని నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది.ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92-94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500-69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడించారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది. రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదురి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్స్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం

మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి.ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్క దేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు. స్థానిక కరెన్సీలు, డిజిటల్ కరెన్సీలు, బంగారం వాడకం పెరగవచ్చు.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన డీసీసీబీ

చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

పార్టీపై మీ నిబద్ధత, అంకితభావం, నాయకత్వ లక్షణాలకు ఈ బాధ్యత దక్కడం ఎంతో గర్వకారణం. మీ నాయకత్వంలో కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావాలని,తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

**పార్టీపై మీ నిబద్ధత, అంకితభావం, నాయకత్వ లక్షణాలకు ఈ బాధ్యత దక్కడం ఎంతో గర్వకారణం.**

**మీ నాయకత్వంలో కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావాలని,తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి గారికి హృదయపూర్వక అభినందనలు.**




# బాంబ్ డిస్పోజల్ టీంకు సంబంధించి 02 రోజుల రిఫ్రెష్‌మెంట్ కోర్స్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు నేడు బి డి టీం (బాంబ్ డిస్పోజల్ టీం) సంబంధించి 2 రోజుల రిఫ్రెష్‌మెంట్ కోర్స్‌ను ప్రారంభించారు. ఈ కోర్స్ పోలీస్ టీమ్ సభ్యుల ఆచరణాత్మక నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉద్దేశించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ ఇందులో బిడీ టీం సభ్యులకు ఆధునిక సాంకేతికతలు, బాంబు డిటెక్షన్ మరియు డిస్పోజల్ పద్ధతులపై శిక్షణలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. పోలీసు బాంబ్ డిటెక్షన్ టీమ్ ముఖ్యమైన బందోబస్తులలో భద్రతా తనిఖీలకు కీలక పాత్ర పోషిస్తుంది. వివిఐపి వీ ఐ పి సందర్శనలు, పెద్ద సమావేశాలు, మతపరమైన కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా యాంటీ-సబోటేజ్ చెక్‌లు చేస్తాయి, అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు లేదా ఐ ఈ డిలను తనిఖీ చేసి, ప్రజలను రక్షిస్తాయి.స్నిఫర్ డాగ్స్, మెటల్ డిటెక్టర్లు, ఎక్స్-రే స్కానర్లతో రోప్ పార్టీలు ఏర్పాటు చేసి, మార్గాలు, వేదికలను తనిఖీలు చేస్తాయి.ఈ బృందాలు ఉగ్రవాద బెదిరింపులను నివారించడం, ప్రజా జీవన, ఆస్తులను కాపాడటం వంటి లక్ష్యాలతో ఏర్పడ్డాయని తెలియజేస్తూ ఇలాంటి రిఫ్రెషర్ కోర్సులు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు,మంజునాథ్ ,సురేష్ బాబు మరియు బాంబు డిటెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు బుధవారం రోజున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేశారు. పంట నమోదు చేసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం నుంచి వచ్చే మద్దతు ధర,ఇన్సూరెన్స్ వంటి పథకాలు వర్తిస్తాయని తెలిపారు.అదేవిధంగా రైతులందరూ పంట మార్పిడి తప్పనిసరిగా చేసుకొని ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు.అనంతరం ఏవో సురేష్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎరువుల కొరత ఎక్కడాలేదని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బొందిమడుగుల గ్రామ సర్పంచు గౌరవ సలహాదారులు ప్రతాప్, సింగిల్ విండో డైరెక్టర్ మోహన్,ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి,బత్తిన లోకనాథ్,గోవర్ధన్ నాయుడు,గిరిగేట్ల సత్య ప్రకాష్,వ్యవసాయ శాఖ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వదిలి వెలుగు వైపు అడుగేయండి:



**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

విశ్వ హిందూ పరిషత్ మహిళా విభాగం మాతృశక్తి ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు నగర అధ్యక్షులు సుహాసిని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల మత్తు పదార్థాల వల్ల యువత ఏ రకంగా నిర్వీర్యం అవుతుందో తెలుపుతూ అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు.నగర అధ్యక్షులు సుహాసిని రెడ్డి మాట్లాడుతూ అత్యధిక యువత ఉన్న భారత దేశ భవిష్యత్ నిర్ణయించే విద్యార్థులు మత్తుకు బానిసలైతే వచ్చే అనర్థాలను సవివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ప్రగతి రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య , బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ సందీప్ నాగిరెడ్డి , మురళి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఎస్.ఐ బాల నరసింహులుకు ఘన సన్మానం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి పోలీస్ స్టేషన్ నుండి కర్నూలు ఎస్బి కు బదిలీపై వెళ్తున్న ఎస్సై బాల నరసింహులుకు బుధవారం రోజున తుగ్గలి పోలీస్ స్టేషన్ నందు పోలీసు అధికారులు ఘనంగా సన్మానించారు. జొన్నగిరి ఎస్ఐ ఎన్.సి మల్లికార్జున,తుగ్గలి పోలీస్ సిబ్బంది ఎస్సై బాల నరసింహులుకు శాలువాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుగ్గలి ఎస్.ఐ గా విధులను నిర్వహించి తక్కువ కాలంలోనే ఎక్కువ ప్రశంసలను పొందారని వారు తెలియజేశారు. అనంతరం సన్మాన గ్రహీత ఎస్సై బాల నరసింహులు మాట్లాడుతూ తుగ్గలి ఎస్సైగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విధులకు సహకరించిన తోటి పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు,ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి పోలీస్ సిబ్బంది,హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి.

ఆర్జేడికి యుటియఫ్ కడప జిల్లా శాఖ వినతి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఇటీవల బదిలీ పొంది రిలీవ్ కానీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు కోరారు. బుధవారం సాయంత్రం కడపలోని ఆర్జేడి కార్యాలయంలో ఆర్జేడి శామ్యూల్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 మే, జూన్ నెలల్లో జరిగిన ఉపాధ్యాయ బదిలీల అనంతరం అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడి బదిలీ పొందిన ఉపాధ్యాయులు రిలీవ్ కాకుండా పాత పాఠశాలల్లోనే కొనసాగుతున్నారని, అనేక ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతతో 10వ తరగతి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదని తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న వేళ ఉపాధ్యాయుల కొరత తీర్చడానికి ప్రభుత్వం అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించుటకు నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ ఎందుకు ఆలస్యమవుతున్నదో తెలపాలన్నారు. దీంతోపాటు రిలీవ్ కానీ ఉపాధ్యాయుల సంఖ్య కనుగుణంగా అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను మంజూరు చేయకుండా, నామమాత్రంగా కేటాయించడం తగదన్నారు. నాన్ రిలీవ్ టీచర్ల సంఖ్య మేరకు నియమకాలు చేపట్టాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను వెంటనే నియమించి బోధనకు ఆటంకం లేకుండా చూడాలని, అకడమిక్ ఇన్స్ట్రక్టర్లు చేరిన వెంటనే రిలీవ్ కానీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# బాల్య వివాహాల రహిత సమాజం కోసం కృషి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో బాల్య వివాహాల రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ వయోల ప్రీతి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కె. తిమ్మాపురం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో “బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం”తో బాల్య వివాహ నిర్మూలనకు సంబంధించి వంద రోజుల జాతీయ ప్రచారంలో బాగంగా విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచారం అంటే 2026 మార్చి 8వ తేది వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాల కారణంగా చిన్న వయస్సులోనే పెళ్లిలు చేసి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాల్య వివాహాలను అరికట్టాలనే ఉద్దేశంతో ప్రజలకు అవగాహన తీసుకువచ్చి వాటిని నిర్మూలించాలని దృఢసంకల్పంతో ఉందన్నారు. అలాగే బాలికలు గుడచ్, బ్యాడ్ టచ్ను తెలుసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు బాలికల విద్యను ప్రోత్సహించాలని, పాఠశాల స్థాయికే బడి మాన్పించి పెళ్లిళ్లు చేస్తు బరువు తీర్చుకున్నామనుకుంటున్నారని, అలా కాకుండా బాలికలను ఉన్నత చదువులు చదివిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో బాలురతో సమానంగా బాలికలు రాణిస్తున్నారన్నారు. గ్రామాల్లో బాల్యవివాహాలు చేస్తున్నట్లు తెలిస్తే మాకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, అంగన్వాడీ వర్కర్లు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# 1.మూగ,చెవిటి,మానసిక వికలాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేస్తున్న ఆర్టీసీ టికెట్ ట్రాఫిక్ విశ్రాంత ఇన్స్పెక్టర్ హనుమంతరావు

2.పిల్లలకు కేక్ పెడుతున్న ఆర్టీసీ టికెట్ ట్రాఫిక్ విశ్రాంత ఇన్స్పెక్టర్ హనుమంతరావు

3.మూగ,చెవిటి, మానసిక వికలాంగ పిల్లలకు పలావు పొట్లాలను పంపిణీ చేస్తున్న ఆర్టీసీ టికెట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనుమంతరావు

మానవసేవే మాధవ సేవ

**సత్తెనపల్లి,డిసెంబర్ 17**



మానవసేవే మాధవసేవ అని ప్రతివారు సేవాగుణాన్ని కలిగి ఉండాలని ఆర్టీసీ టికెట్ ట్రాఫిక్ విశ్రాంత ఇన్స్పెక్టర్ గుడిపూడి హనుమంతరావు అన్నారు. జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలోని పరివర్తన చెవిటి,మూగ,మానసిక వికలాంగుల ఆశ్రమంలో పెదకూరపాడుకు చెందిన జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్వివిఎస్ వరప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ఆపదంటే అక్కున చేర్చుకునే మనసున్న మహారాజు వరప్రసాద్ అని ఆయన పుట్టినరోజు పరివర్తన విభిన్న ప్రతిభావంతుల చిన్నారుల మధ్య జరపటం ఆనందంగా ఉందన్నారు.కుల, మత ప్రాంత విభేదం లేకుండా అందరిని ఆప్యాయంగా పలకరించి ఆపదంటే సహాయానికి ముందుకు వచ్చే వ్యక్తి వరప్రసాద్ అని అన్నారు. జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ చెవిటి,మూగ, మానసిక వికలాంగులను ఎవరు చిన్న చూపు చూడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, పరివర్తన నిర్వాహకులు కొరబండి కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ముందుగా కేకు కట్ చేసి విభిన్న ప్రతిభావంతులకు తినిపించారు.అనంతరం పలావు పొట్లాలను పంపిణీ చేశారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయకార్యదర్శిగా రంగప్ప ఎన్నిక

**నందవరం (ఉదయం న్యూస్)**



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నందవరం గ్రామానికి చెందిన రంగప్ప ఎన్నికయ్యారు. రంగప్ప ఎన్నికపై నందవరం గ్రామ ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 25వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 12,13,14 తేదీలలో తిరుపతి నగరంలోని కచ్చేడి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి హాజరైన ప్రతినిధులు,పరిశీలకుల సమక్షంలో జరిగిన ఈ మహాసభల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నూతన కమిటీని ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రంగప్పను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమానికి మరింత బలం చేకూరుస్తుందని మహాసభ అభిప్రాయపడింది.అనంతరం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ రంగప్ప మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై భవిష్యత్తులో ఉద్యమాలు, పోరాటాలకు ఎస్ఎఫ్ఐ పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యా విధానాలు పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వాలు విధానాలు అమలు చేస్తున్నాయని ఆరోపించారు. విద్యాకు బడ్జెట్‌లో కోతలు విధించడం,ఫీజులను పెంచడం,స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం 2020 (ఎన్ఈపీ) విద్యను పూర్తిగా ప్రైవేటు చేతుల్లోకి అప్పగించే కుట్రగా మారిందని, దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కర్నూలు జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు,పాలిటెక్నిక్‌లు, ఐటీఐలు,ఇంజినీరింగ్ కళాశాలల్లో అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. ప్రయోగశాలలు,గ్రంథాలయాలు, వసతిగృహాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థి హాస్టళ్లలో భోజన నాణ్యత దిగజారడం, తాగునీటి సమస్యలు,మరుగుదొడ్ల లేమి వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎలాంటి ఆలస్యం లేకుండా విడుదల చేయాలని కోరారు. తక్షణమే మెడికల్ కళాశాలలో ప్రవేట్కరణ నిలిపివేయాలని అన్నారు.విద్యను పూర్తిగా ఉచితంగా,నాణ్యంగా అందించే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థుల హక్కులు కాపాడేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరంతర ఉద్యమాలు, ఆందోళనలు, పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# పిడుగురాళ్లలో పెన్షనర్లకు ఘన సన్మానం

ముఖ్యఅతిథిగా గురజాల ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, డిసెంబర్ 17 :**



పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు బుధవారం “ప్రపంచ పెన్షనర్స్ రోజు” ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ - పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్ల సన్మాన కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు వయస్సు నిండిన మరియు 1000 చంద్ర దర్శనములు (పూర్ణిమలు) దర్శించిన పుణ్యాత్ములకు (అనగా 83 సం?ల 4 నెలలు నిండిన) ‘వరల్డ్ పెన్షనర్స్ డే” సందర్భముగా సన్మానం చెయ్యటం జరిగింది.

# పెన్షనర్లను ఘన సన్మానం చేసిన సిపిఐ

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, డిసెంబర్ 17 :**



వరల్డ్ పెన్షనర్స్ డే సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలో పలువురు పెన్షన్లకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు షేక్ హసన్, ఏఐటీయూసీ నాయకులు మక్కెన పున్నారావు, ఎస్ టి యు నాయకులు బిజీ కే మాస్టార్ లను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పిడుగురాళ్ల మండల శాఖ కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

# అరటిపండుతో కలిపి తినొద్దు..!



సీజన్లతో సంబంధం లేకుండా ఎక్కడ పడితే అక్కడ తక్కువ రేట్‌లో దొరికేది ఒక్క అరటి పండు మాత్రమే. అరటిపండును పిల్లల నుంచి పెద్దల వరకూ ఎంతో ఇష్టంగా తింటుంటారు. అరటిపండులో పోషకాలూ సమృద్ధిగా ఉంటాయి. దీనిలో.. ఫ్యాట్స్, పిండిపదార్థాలు, ప్రోటిన్, ఫైబర్, పొటాషియం, ఫాస్ఫరస్, పెప్టిన్, సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్, విటమిన్–సి, విటమిన్–బి6 ఉంటాయి. అందుకే చాలామంది రెగ్యులర్‌గా అరటిపండు తింటుంటారు. అయితే, అరటిపండును కొన్ని ఆహార పదార్థాలతో కలిపి తీసుకోవద్దని నిపుణులు అంటున్నారు.

పాలతో వద్దు.. చాలామంది మిల్క్ షేక్స్‌లో అరటిపండును చాలా ఎంజాయ్ చేస్తూ ఉంటారు. అయితే.. పాలు, అరటిపండు కలిపి తిసుకోకూడదని నిపుణులు అంటున్నారు. అరటిపండ్లకు ఆమ్ల స్వభావం ఉంటుంది, పాలు తియ్యగా ఉంటాయి. ఇవి శరీరంలో గందరగోళాన్ని సృష్టిస్తాయి. ఇది జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. ఈ రెండూ కలిపి తింటే.. అనారోగ్యాలకు కారణం అయ్యే.. విష పదార్థాల ఉత్పత్తి అవుతుంది. ఇది శరీరంలో జీర్ణాశయ మంటను ఆర్పుతుంది. తద్వారా జీర్ణాశయ సమస్యలకు దారితీస్తుంది. అంతే కాదు.. దగ్గు, జలుబు ఇతర అనారోగ్యాల ముప్పును పెంచుతుంది.

రెడ్‌మీట్, అరటిపండు.. అరటిపండులో ప్యూరిన్ ఉంటుంది, ఇది అరటిపండు త్వరగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. రెడ్ మీట్‌లో ప్రొటీన్ కంటెంట్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. విరుద్ధ స్వభావం ఉన్న రెండు ఆహార పదార్థాలు కలిపి తింటే.. ఎసిడిటీ, గ్యాస్ట్రిక్ సమస్యలకు దారితీస్తుందని నిపుణులు అంటున్నారు.?

బేకింగ్ ఫుడ్స్, అరటిపండ్లు.. బేకింగ్ ఫుడ్స్‌లో ప్రాసెస్ చేసిన పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అరటిపండ్లు, త్వరగా జీర్ణం అవుతాయి. విరుద్ధ స్వభావం ఉన్న రెండు ఆహార పదార్థాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు ఎదురవుతాయి.

సిట్రస్ పండ్లు.. ఆయుర్వేదం ప్రకారం విరుద్ధ స్వాభావం ఉన్న ఆహార పదార్థాలు తింటే.. వాత, పిత్త, కఫ దోషాల్లో అసమతుల్యత ఏర్పడుతుంది. అందుకే.. నిమ్మ, దానిమ్మ, స్ట్రాబెర్రీ వంటి సిట్రస్ పండ్లను అరటిపండ్లతో కలిపి తీసుకోకూడదు. ఇవి కలిపి తింటే వికారం, తలనొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.

# వీటిని తింటే లాభాలు





గుడ్లు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ప్రోటీన్స్‌తో పాటు పోషకాలు కూడా ఉన్నాయి. అయితే, వీటిని తినలేని వారు ఏమేం తినొచ్చో తెలుసుకోండి.

గుడ్లు తినలేరా.. వీటిని తింటే అవే లాభాలు అందుతాయి.. గుడ్లు రోజూ తినడం మంచిదని అంటారు. గుడ్లు తినలేని వారు కొన్ని ఫుడ్స్ తీసుకోవచ్చు. వీటి వల్ల గుడ్లతో సమానమైన పోషకాలు మన బాడీకి అందుతాయి. అలాంటి ఫుడ్స్ ఏంటి. వీటిని తింటే కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి.

చిన్నారులలో ఉండే భయాలు, ఫోబియాలను పోగొట్టడం ఎలా?





అరటి పండ్లు.. అరటి పండ్లు తింటే కడుపు నిండిన ఫీలింగ్ వస్తుంది. ఇది పొటాషియం సహా ఖనిజాలను విటమిన్ సి, మరికొన్ని విటమిన్లని అందిస్తుంది. అరకప్పు అరటి పండు ముక్కలు తింటే గుడ్డుతో సమానమైన పోషకాలను పొందొచ్చు.

చియా సీడ్స్.. చియా సీడ్స్.. బరువు తగ్గడానికి కూడా వీటిని హ్యాపీగా తినొచ్చు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్ పుష్కలంగా ఉండే ఈ గింజల్ని తింటే కొవ్వు పేరుకుపోకుండా చేస్తుంది. కొవ్వుని కరిగిస్తుంది. ఇతర ఆహారాల నుండి ప్రోటీన్లని గ్రహించడంలో హెల్ప్ చేస్తుంది.







ఫ్లాక్ సీడ్స్.. ఇవి చూడ్డానికి చిన్నగా ఇందులోని గుణాలు అమోఘం అని చెప్పొచ్చు. ఇందులో ఎక్కువగా ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఓ చెంచా అవిసెల్లో గుడ్డు పచ్చసొనలో ఉండే పోషకాలు ఉంటాయి.

ఆలివ్ ఆయిల్‌లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉండడమే కాకుండా ప్రోటీన్స్ కూడా ఉంటాయి. వీటితో పాటు పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని సలాడ్స్, స్టిర్ ఫ్రై, సూప్స్ చేయడానికి వాడొచ్చు. వీటిని తింటే గుడ్లతో సమానమైన పోషకాలను పొందొచ్చు.

బంగాళాదుంపలు.. కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండే బంగాళాదుంపలు కూడా తినొచ్చు. ఇందులో స్టార్చ్ మాత్రమే కాదు.. పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. అయితే, దీనని నూనెలో ఫ్రై చేయడం లాంటివి చేయకుండా ఆవిరిపై ఉడికించి, పచ్చిగా, సలాడ్స్‌లా చేసి తినొచ్చు.

గుమ్మడికాయ.. గుమ్మడికాయల్లోనూ గుడ్లలో ఉండే పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా చలికాలంలో వీటిని తీసుకుంటే చాలా మంచిది. ఈ కాయని సలాడ్‌లో వేసుకుని తీసుకోవచ్చు. దీనిని ఉడికించి, గుజ్జులా అయినా ఫ్రై చేసి తినొచ్చు.

టోఫు.. గుడ్లు తినలేని వారు టోఫు తినడం మంచిది. దీనిని తీసుకోవడం వల్ల పోషకాలు అందుతాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని మనం కర్రీలా చేసి తినొచ్చు. పనీర్ బదులు కూడా వాడొచ్చు.

# మీ జుట్టు రాలుతోందా..?







ఈ రోజుల్లో లైఫ్‌స్టైల్ మార్పులు, కాలుష్యం, ఒత్తిడి, చెడు ఆహార అలవాట్ల కారణంగా చాలా మంది జుట్టు వీక్‌గా మారుతుంది. ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్దీ.. ఈ సమస్య పెరుగుతూ ఉంటుంది. దీని కారణంగా.. జుట్టు నిర్జీవంగా మారడం, జుట్టు చిట్లిపోవడం, జుట్టు ఎక్కువగా రాలడం, జుట్టు పొడిబారడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. స్టైలింగ్, కెమికల్ ఉత్పత్తుల వాడకం, పర్యావరణ కారకాల వల్ల జుట్టు మరింత వీక్‌గా మారుతుంది. మీ జుట్టును హెల్తీగా, బలంగా ఉంచుకోవడానికి కొన్ని జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.?

ఇవి తినండి.. మీ డైట్‌లో సమతుల్య ఆహారం చేర్చుకోండి. మీ ఆహారంలో విటమిన్స్, ఐరన్, జింక్ సమృద్ధిగా ఉండేలా తీసుకోండి. మీ జుట్టు హెల్తీగా పెరగడానికి ఈ పోషకాలు కచ్చితంగా అవసరం. మీ ఆహరంలో గుడ్లు, పాలకూర, కాయధాన్యాలు, నట్స్, విత్తనాల్ను, చేపలు, డైరీ ఉత్పత్తులు, సిట్రస్ పండ్లు ఎక్కువగా చేర్చుకోండి.

వారానికి ఒకసారి ఇలా.. వారానికి ఒకటి, రెండుసార్లు లోతైన డీప్ కండీషనింగ్ ప్యాక్స్ వేసుకోండి. ఇవి మీ జుట్టుకు తేమ, పోషణ, మరమ్మత్తుకు సహాయపడతాయి. మీరు కెరాటిన్, ప్రోటీన్, బయోటిన్, నూనెలు ఉన్న.. న్యాచురల్ ఉత్పత్తులు ఉపయోగించి హెయిర్ ప్యాక్స్ వేసుకోండి. గుడ్లు, పెరుగు, తేనె, మెంతులను ఉపయోగించి.. హెయిర్ మాస్కులు వేసుకోండి. ఇవి మీ జుట్టుకు బయట నుంచి పోషణను అందిస్తాయి.

స్టైలింగ్, హెయిర్ కలర్ వద్దు.. మీ జుట్టు మరీ వీక్‌గా ఉంటే.. హెయిర్ స్టైలింగ్, కలరింగ్ మానుకోండి. ఇవి మీ జుట్టు బయటి రక్షణ పొర అయిన క్యూటికల్‌కు హాని కలిగిస్తాయి. దీని కారణంగా జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం, రంగు పాలిపోతుంది. మీరు హీట్ టూల్‌ని వాడుతున్నట్లైతే.. హీట్ ప్రొటెక్టెంట్ స్ప్రే, తక్కువ/ మీడియం సెట్టింగ్‌ని ఉపయోగించండి. మీరు జుట్టుకు రంగు వేయాలనుకుంటే.. న్యాచురల్ కలర్స్‌ను వాడండి.

చివర్లు కత్తిరించండి.. మీ జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి, స్ప్లిట్ ఎండ్స్‌ను నివారించడానికి.. మీ హెయిర్ చివర్లు తరచుగా కట్ చేయండి. స్ప్లిట్ ఎండ్స్ కారణంగా జుట్టు నిస్తేజంగా, డ్రైగా మారుతుంది. మీ హెయిర్‌ను ప్రతి ఆరు నుంచి ఎనిమిది వారాలకు చివర్లు కత్తిరించండి. మీ మాడు ఆరోగ్యంగా ఉండటానికి, జుట్టు హెల్తీ, ఒత్తుగా పెరగాలంటే.. మర్దన చేసుకోవడం వల్ల కేవలం మాడుకు రక్తప్రసరణ సక్రమంగా జరగడమే కాకుండా హెయిర్ గ్రోత్ బాగుంటుంది. నూనెతో తరచూ మర్దన చేసుకోవడం వల్ల కురులు మిలమిలా మెరుస్తాయి. అలాగే ఒత్తుగా కూడా కనిపిస్తాయి. మీరు కొబ్బరి, బాదం, ఆలివ్ వంటి నూనెలతో.. మీ తలను మసాజ్ చేయండి.

# పిల్లలు పాలు ఇష్టంగా తాగుతారు







పిల్లలకు పాలు బలవర్ధకమైన ఆహారం. పాలలో ప్రొటీన్, పిండి పదార్థాలు, ఫ్యాట్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఫోలేట్, కొలీన్, విటమిన్ బి12, ఏ, డి వంటి పోషకాలు ఉంటాయి. ఇవి పిల్లల ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయి. పాలు రోజూ తాగితే ఎముకలు బలోపేతం కావటానికి, రోగనిరోధకశక్తి, జీవక్రియల వేగం పెరగటానికి తోడ్పడతాయి. అయితే, చాలామంది పిల్లలు పాలు తాగడానికి అంతగా ఇష్టపడరు. పిల్లలతో పాలు తాగించడానికి తల్లిదండ్రులు ఎన్నో యాతనలు పడుతుంటారు. మీ చిన్నారులు కూడా మీ పిల్లలు పాలు తాగడానికి, ఇబ్బంది పెడుతుంటే.. వాళ్లు బ్రేక్‌ఫాస్ట్‌గా తినడానికి ఇష్టపడే కార్న్‌ఫ్లేక్స్‌ను పాలలో మిక్స్ చేసి ఇవ్వండి. ఇలా చేస్తే వాళ్లు పాలను చాలా ఇష్టంగా తీసుకుంటూ ఉంటారు. ఇలా చేస్తే.. వాళ్లు పాలు తాగడంతో పాటు వారి బ్రేక్‌ఫాస్ట్ కూడా పూర్తవుతుంది. వెన్నతో పాటే.. వెన్నపాలు టేస్ట్‌గా ఉంటాయి. అయితే కొంతమంది తల్లులు పిల్లలకు వీటిని నేరుగా ఇస్తే.. అందులోని కొవ్వులు శరీరంలోకి చేరి.. లేనిపోని సమస్యలకు దారితీస్తాయన్న సందేహంతో వెన్న తొలగించి అందిస్తారు. కానీ, పాలలో కొవ్వు లేకపోతే.. పిల్లలు అంతగా ఇష్టపడరు. అందుకే పాలు ఇవ్వడం ప్రారంభించినప్పుడు వెన్నతోనే ఇస్తూ.. క్రమంగా అందులోని వెన్న శాతాన్ని తగ్గిస్తే మంచిది. ఇలా చేస్తే.. వాళ్లు పాలు తాగుతారు. స్మూతీస్, మిల్క్ షేక్స్‌లా ఇవ్వండి.. మీ పిల్లలు పాలు ఇష్టంగా తాగాలంటే.. రకరకాల పండ్లతో స్మూతీలు, మిల్క్‌షేక్స్‌గా తయారు చేసి వారికి ఇవ్వండి. వీటి తయారీలో పండ్ల పరిమాణం కాస్త తక్కువగా, పాల పరిమాణం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇలా ఇవ్వండి.. మీ పిల్లలకు పాలతో చేసే సేమ్యా, కలాకండ్, ఖీర్ ఇవ్వండి. చక్కెర తక్కువగా ఉండేలా చూసుకోండి. అలాగే పిల్లలకు ఐస్‌క్రీమ్ అంటే ఎంతిష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కాబట్టి ఇంట్లోనే పాలతో ఐస్‌క్రీమ్ తయారు చేయవచ్చు.



# దంత సమస్యలు రాకుండా..



పిల్లల్లో దంత సమస్యలు కామన్. చిన్న వయసులో వారి దంతాలకు ఏవైనా సమస్యలు రాకుండా సరిగ్గా తోమడం నేర్పించాలి. దీని వల్ల దంత సమస్యలు రాకుండా ఉంటాయి. మరి ఆ టిప్స్ ఏంటో తెలుసుకోండి.

పెద్దవారికంటే చిన్న పిల్లల పళ్ళు త్వరగా పాడవుతాయి. దీనికి కారణం పెద్దవాళ్ళు పాటించే జాగ్రత్తలు పాటించకపోవడం. వారి పళ్ళు పాడవ్వకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అవేంటో తెలుసుకోండి. పిల్లలు పళ్ళు తోమేటప్పుడు వారి దగ్గరే ఉండి సరైన విధంగా పళ్ళు తోముకునేలా చూడండి. పేస్టు ఎక్కువగా పెట్టకుండా కొద్దిగా మాత్రమే పెట్టి అన్ని వైపులా తోమేటట్టు చూడండి. దీని వల్ల అన్ని దంతాలపై ఉన్న మరకలు తగ్గి సమస్య రాకుండా ఉంటుంది.

రాత్రుళ్ళు తోమడం.. చాలా మంది పెద్దవారు ఉదయం, రాత్రి రెండు పూటలా పళ్ళు తోముతారు. పిల్లలు కూడా అలానే తోమేలా చూడండి. రాత్రి పూట భోజనం చేశాక పళ్ళు తోమేలా చూడండి. అదే విధంగా స్వీట్స్, అన్నం తిన్న వెంటనే పళ్ళు క్లీన్ అయ్యేలా చూడండి.

లేకపోతే పిల్లల పళ్ళు పాడైపోతాయి. ఆహార పదార్థాల అవశేషాలు వారి పళ్ళకి అతుక్కుని పళ్ళు పుచ్చిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి, ఎప్పటికప్పుడు పళ్ళు క్లీన్ చేసేలా చూడండి. రాత్రి తోమితే.. రాత్రి పూట దంతాలను క్లీన్ చేస్తే చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. ముఖ్యంగా పిల్లలకు. పళ్ళు పుచ్చిపోకుండా ఉండాలంటే రాత్రిపూట పళ్ళు తోమడం మంచిది. ఇది దంతాల నుండి బ్యాక్టీరియా, ప్లాక్‌ని ఏర్పడకుండా చేస్తుంది. దీంతో పాటు పళ్ళ రంగు మెరుగ్గా మారడమే కాకుండా పళ్ళు బలంగా మారతాయి. చిగుళ్ళ వ్యాధి రాకుండా హెల్ప్ అవుతుంది. చిగుళ్ళు సరిగ్గా ఉంటేనే పళ్ళు కూడా బలంగా ఉంటాయి. దీంతో పాటు నోటి దుర్వాసన దూరమవుతుంది. దీంతో జీర్ణ సమస్యలు, కడుపుల అసిడిటీ వంటి సమస్యలు రాకుండా ఉంటుంది. అందుకే పిల్లలు కచ్చితంగా రాత్రి పూట పళ్ళు తోమేలా చూడండి.

దంతాలను బ్రష్ చేసేటప్పుడు సరిగ్గా నేర్పించాలి. కొంతమంది పిల్లలు గట్టిగ్ బ్రష్ చేస్తుంటారు. దీని వల్ల ఎనామిల్ తొలగిపోతుంది. సరిగ్గా చేసుకునేలా చేయండి. అదే విధంగా టూత్ పేస్ట్ తియ్యగా ఉంటే వారు తింటారు. అలా తినకుండా సరైన మోతాదులోనే పెట్టి ఇవ్వండి. ఎక్కువసేపు బ్రష్ చేయకుండా చూడాలి. బ్రష్ చేశాక కూడా నోటిని నీటితో క్లీన్ చేయండి. లేకపోతే పేస్ట్ మిగిలే ఉంటుంది. ఇది మంచిది కాదు. అదే విధంగా, వారికి రాత్రుళ్ళు చాక్లెట్స్, స్వీట్స్ ఇవ్వకుండా చూడండి. అదే విధంగా, వారు ఏవైనా స్వీట్స్ తిన్నప్పుడు వారి నోటిని శుభ్రంగా క్లీన్ చేసేలా చూడండి. ఎప్పటికప్పుడు వారి నోటిని పుక్కిలించేలా చూడండి.

# ఫీమేల్ సెంట్రిక్ రోల్‌లో భాగ్యశ్రీ



మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఆంధ్ర కింగ్ తాలూకా, కాంతా సినిమాలలో కూడా మెరిసింది. కెరీర్లో అతితక్కువ సమయంలోనే క్రేజీ ఆఫర్ కొట్టేసింది. తాజా టాక్ ప్రకారం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ సెంట్రిక్ సినిమాను లైన్లో పెట్టిందట. అంతేకాదు వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ స్వప్నాదత్, ప్రియాంకా దత్ స్వప్నా సినిమా బ్యానర్‌పై ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది ఈ బ్యానర్. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ స్టబెక్టుతో స్క్రిప్ట్ రెడీ చేశాడట రమేశ్. ఇప్పటిదాకా గ్లామరస్ రోల్స్ లో మెరిసిన భాగ్యశ్రీని ఇక నటనకు ఆస్కారమున్న పాత్రలో చూపించబోతున్నాడట డైరెక్టర్. మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీనగర్‌కు చెందిన ఈ భామ హిందీ ప్రాజెక్టులు యారియాన్, చందూ చాంపియన్‌లో కామియో రోల్స్ లో నటించింది. మిస్టర్ బచ్చన్ సినిమాకు గాను బెస్ట్ ఫీ మేల్ డెబ్యూ ఫర్ తెలుగు అవార్డు అందుకుంది.
మరి తాజాగా చేస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా భాగ్యశ్రీలోని నయా యాంగిల్‌ను చూపించడం ఖాయమైనట్టేనని
ఈ వార్త క్లారిటీ ఇచ్చేస్తుది. మరి భాగ్యశ్రీ ఎలాంటి కథాంశంతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# లవన్ ఇన్సూరెన్స్ కంపెనీ విడుదల వాయిదా




తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు ప్రదీప్ రంగనాథన్. గతేడాది లవ్‌టుడే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ యాక్టర్ ఇప్పటికే డ్రాగన్ , డ్యూడ్ సినిమాలతో మంచి హిట్స్ ఖాతాలో వేసుకున్నాడు. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న చిత్రం లవ్ ఇన్సురెన్స్ కంపెనీ. ఈ సినిమాకు నయనతార భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నాడు.
ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ చిత్రాన్ని డిసెంబర్ 18న విడుదల చేయాలనుకున్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా రిలీజ్ వాయిదా పడ్డది. మూవీ త్వరలోనే విడుదల కానుందని యూఎస్ డిస్టిబ్యూషన్ కంపెనీ అధికారికంగా ప్రకటించింది. అయితే కొత్త తేదీ ఎప్పుడనేది మాత్రం చెప్పలేదు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. తాజా టాక్ ప్రకారం ఈ మూవీని వాలెంటైన్ వీక్‌లో వచ్చే ఫిబ్రవరిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార నిర్మిస్తుంది. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, కృతి శెట్టి, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షారా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌లో భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుందని హింట్ ఇచ్చారు విఘ్నేశ్ శివన్ టీం.


# బాలీవుడ్ వైపు కాంతారా.. కాంత చూపు



కాంతార చాప్టర్ 1 సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్ ఇప్పుడు కొత్త దిశగా అడుగులు వేస్తోంది. కాంతార చాప్టర్ 1 చిత్రంలో యువరాణి కనకవతి అనే ప్రతినాయిక పాత్రలో నటించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రుక్మిణి, తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా హిట్ ఇచ్చిన ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తున్నట్లు వెల్లడించింది. తెలుగు, కన్నడ చిత్రసీమలకు ఇప్పటికే పరిచయమైన ఈ బ్యూటీ, ఇప్పుడు బాలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. అదే సమయంలో తమిళ చిత్రాల్లోనూ క్రేజీ ఆఫర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు సమాచారం. బాలీవుడ్‌పై తన ఆసక్తిని బహిరంగంగానే వ్యక్తం చేసిన రుక్మిణి, హిందీ భాషతో తనకున్న అనుబంధమే అక్కడ నటించాలనే తపనకు కారణమని చెప్పింది. హిందుస్థాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'హిందీ నాకు చిన్నప్పటి నుంచే పరిచయం ఉన్న భాష. మా కుటుంబానికి సైనిక నేపథ్యం ఉండటంతో, వివిధ కంటోన్మెంట్ల మధ్య అనుసంధాన భాషగా హిందీ ఉండేది. అందుకే ఆ భాషపై నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇప్పటివరకు హిందీలో నటించే అవకాశం రాలేదు. కానీ, ఆ భాషలో నా ప్రతిభను నిరూపించుకోవాలని చాలా ఉత్సాహంగా ఉన్నాను. దేవుడి దయతో త్వరలోనే ఆ ప్రయాణం ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాను' అని తెలిపింది. రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన కాంతార చాప్టర్ 1 విడుదలై సంచలన విజయం సాధించగా, ఇందులో రుక్మిణి వసంత్ ప్రతినాయిక పాత్రలో కనిపించి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఆమె అందచందాలు, నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రస్తుతం ఈ సినిమా విజయం ఇచ్చిన ఆనందాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నానని చెప్పిన రుక్మిణి, త్వరలో కాంతార టీమ్ అంతా కలిసి విజయోత్సవాన్ని జరుపుకుంటామని వెల్లడించింది. ఉత్తరాఖండ్, రాజస్థాన్, జార్ఖండ్ సహా దేశం నలుమూలల నుంచి వస్తున్న స్పందనలు తనను ఎంతో ఉత్సాహపరుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బాలీవుడ్ ఎంట్రీతో పాటు దక్షిణాది భాషల్లోనూ రుక్మిణి వసంత్ కెరీర్ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## 552 కోట్లు వసూలు చేసిన
# ధురంధర్


కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది బాలీవుడ్ మూవీ




'ధురంధర్'. డిసెంబరు 5న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.552 కోట్లు వసూలు చేసింది. ఈ విజయంపై హీరో రణ్‌వీర్ సింగ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. 'అదృష్టానికి మంచి అలవాటు ఉంది. సమయానికి తగ్గట్టు అది మారుతూ ఉంటుంది. కానీ, ఓర్పు చాలా ముఖ్యం' అని పేర్కొన్నారు. తన గత చిత్రాల ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలా రాసినట్టు అనిపిస్తోంది. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్'ది ప్రస్తుతానికి నాలుగో స్థానం. 'కాంతార: చాప్టర్ 1' తొలి స్థానంలో, 'ఛావా' ద్వితీయ స్థానంలో, 'సైయారా' తృతీయ స్థానంలో ఉన్నాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ సినీ ప్రముఖులనూ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాని మెచ్చిన వారిలో అల్లు అర్జున్ ఒకరు. నిడివి ఎక్కువైనా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని ఈ సినిమా మూడున్నర గంటలతో మరోసారి రుజువైంది. హీరో రణ్‌వీర్‌తోపాటు కీలక పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాకు ఈ సినిమాతో మరింత పేరొచ్చింది. ఈ సినిమాలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా నటించిన మాధవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధురంధర్' ట్రైలర్‌లాంటిదని, అసలు సినిమా 'ధురంధర్ 2' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచారు. సీక్వెల్‌లో రణ్‌వీర్ నటన మరో స్థాయిలో ఉంటుందన్నారు. పార్ట్ 1తో పోలిస్తే పార్ట్ 2లో తన పాత్రకు స్కోప్ ఎక్కువ అని మాధవన్ తెలిపారు. 2026 మార్చి 19న 'ధురంధర్ 2' విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

# స్టైలిష్ ఫోజులతో ఆకట్టుకుంటున్న నభా నటేష్!

సోషల్ మీడియా వాడకం పెరిగిపోయిన తర్వాత చాలామంది సెలబ్రిటీలు ముఖ్యంగా వర్కౌట్స్ చేస్తూ కూడా ఆ ఫోటోలను అభిమానులతో పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే కొంతమంది జిమ్లో వర్కౌట్స్ చేయడమే కాకుండా అక్కడ స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చి అభిమానులను అలరిస్తున్నారు. అందులో భాగంగానే ప్రముఖ హీరోయిన్గా పేరు సొంతం చేసుకున్న నభా నటేష్ కూడా జిమ్ నుండి కొన్ని ఫోటోలను పంచుకుంది. అందులో స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చి అందరిని ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం నభా నటేష్ కి సంబంధించిన ఫోటోలు వైరల్ గా మారుతున్నాయి. 1995 డిసెంబర్ 11న కర్ణాటక రాష్ట్రం చిక్ మంగళూరు జిల్లా శృంగేరి లో జన్మించిన ఈమె మంగళూరులో ఇన్ఫర్మేషన్ సైన్స్ లో అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ పూర్తి చేసింది. చదువుకుంటుండగానే మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ఈమె ఫెమినా మిస్ ఇండియా బెంగళూరు 2013లో టాప్ టెన్ లో ఒకరిగా కనిపించింది.



ఆ తర్వాత సినిమాల్లోకి అడుగు పెట్టిన ఈమె.. తొలిసారి 2015లో శివ రాజ్ కుమార్ తో కలిసి కన్నడ మూవీ వజ్రకాయలో నటించింది. ఈ చిత్రం ద్వారానే సినీ ఇండస్ట్రీకి పరిచయమైంది నభా నటేష్. ఈ సినిమా సూపర్ హిట్ విజయాన్ని అందుకోవడంతో అమ్మడికి మంచి గుర్తింపు లభించింది. – డెకాయిట్ కోసం భలే ప్లాన్ 2018లో తెలుగులో తొలిసారి నన్ను దోచుకుందువటే అనే సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది. అదుగో, ఇస్మార్ట్ శంకర్, డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్ వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకులను అలరించింది. ఇకపోతే గత కొంతకాలం క్రితం యాక్సిడెంట్ బారిన పడ్డ ఈమె దాని నుండి రికవరీ అవ్వడానికి దాదాపు ఏడాదికి పైగానే సమయాన్ని తీసుకుంది. ఇప్పుడు వరుసగా హిస్టారికల్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ బిజీగా మారింది నభా నటేష్. ప్రస్తుతం నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇటీవల ఈమె పుట్టినరోజు సందర్భంగా ఈమె ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా మేకర్స్ రిలీజ్ చేశారు. సుందరవల్లి పాత్రలో నటిస్తున్నట్లు ఈమె పాత్రను రివీల్ చేశారు. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలవల్ల వాయిదా పడుతూ వస్తోంది. హిస్టారికల్ బ్యాక్ గ్రౌండ్ లో వస్తున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కాబోతోంది. ఈ చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పణలో భువన్ శ్రీకర్ నిర్మిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంతోపాటు విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న నాగబంధం అనే చిత్రంలో కూడా హీరోయిన్గా నటిస్తోంది. ఒకవైపు గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా మరొకవైపు ఇలా హిస్టారికల్ పాత్రలలో కూడా నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. దీనికి తోడు ఒక వైపు సినిమాలలో బిజీగా ఉంటూనే మరొకవైపు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు డిఫరెంట్ ఫోటోషూట్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది నభా నటేష్.



# శ్రీవారిని దర్శించుకున్న రాహుల సిప్లిగంజ్ దంపతులు

తిరుమల శ్రీవారిని గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ దంపతులు దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.